# సగటు సరసాలు

ట్రింగ్.. ట్రింగ్... ట్రింగ్..

''హలో! సాయి కన్‌స్ట్రక్షన్స్''

''హలో! చరణ్‌గారు కావా ండీ''

సాయి కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలో మ్రో గిన ఆ ఫోన్‌ని అందుకున్న వివేక్, డిజైన్ ఇంజనీర్ చరణ్ సంజ్ఞ చేసి ఫోన్ అందుకోమని చెబుతూ ''మీ ఆవిడ అనుక టా'' అన్నాడు కొసమెరుపుగా.

తన టేబిల్ మీద ఫోన్ తీసుకొంటు ''చరణ్ స్పీకింగ్'' అన్నాడు ఎవరు ఫోన్ చేస్తే వీడికెందుకు అనుకొం టూ.

''ఏమండీ! మరి. నేను రమని మాట్లాడ న్నా'' అంది చరణ్ భార్య రమ.

''ఊ.. ఏమిటి?'' యధాలాపంగా అడిగా చరణ్.

''ఆదే.. ప్రొద్దుట.. నలతగా ఉందన్నారు. లవు పెట్టమంటే అర్జెంట్ పని వుందంటూ వెళ్ళారు. ఇప్పుడెలా ఉంది?''

''ఫర్వాలేదు'' ముక్తసరిగా చెప్పాడు.

''ఏం లేదు. మీ జేబులో క్రోసిన్ టాబ్లెట పెట్టాను వేసుకొని కాఫీ త్రాగండి. తగ్గుకొంటుంది'' చెప్పింది రమ ఎంతో అను యంతో.

''ఊ.. అలాగే.. అవసరమయితే వేసుకొం లే'' చిన్నగా విసుగు మొదలవుతోంది చరణ్‌కి.

''మీ క్యారేజ్‌లో తేలికగా అరిగేవే చేసి పె ను. కంగారుగా కాకుండా నింపాదిగా తినండి. లేదంటే లంచ్ టైంలో ఇంటిక ) భోజనం చేసి ఓ గంట రెస్ట్ తీసుకొని వెళ్ళండి..''

''ఊ.. చూద్దాం'' అసహనం చరణ్ గొం లో.

''ఏమిటండీ! ఏమీ మాట్లాడరు. తలన ) బాగా ఎక్కువగా ఉందా.. సెలవు పెట్టమంటే పెట్టకపోతిరి. త రాద్దును కదా'' ఎంతో ఆదుర్దా రమ గొంతులో.

''అబ్బా... నాకిప్పుడు బాగానే ఉంది. న ) చంపొద్దు.. పని ఉంది. వదిలేయ్. పూర్తి చేసి వేగం ఇంటికొస్తాను. ఇలా న్ను, మాటి మాటికి డిస్టర్బ్ చేస్తే పని పూర్తవ్వక ఇక్కడే ఉండాల్సి వస్తుం '' అన్నాడు విసుగ్గా.

''అయ్యో! ఇంక నేను ఫోన్ చెయ్యనులెం ! వేగం వచ్చేయండి. ఉంటా!'' క్రెడిల్ చేసిన చప్పుడు అటునుం ఓ నిట్టూర్పు చరణ్ నుంచి.

ఆ పూట అప్పటికి చరణ్‌కది రెండో ఫో భార్యనుంచి. ప్రొద్దుట ఆఫీసుకు బయలుదేరే ముందు కొద్దిగా ఫీవరిష్‌గా ఉం చెప్పాడు. రమకి కంగారుగా ఉంది.

రమ డిగ్రీ చదువుకున్నా, గృహిణిగానే ఉ పోయింది. భర్త, పిల్లల ఆలనాపాలనే స్త్రీకి ప్రథమ ఉద్యోగమని ఆమె అభిప్రా ం. ఆమె అందంగానే ఉన్నా ఆ అందం అంతా ఆమె అణకువ మాటున ణిగిమణిగి ఉంటుంది.

★ ★ ★

ట్రింగ్.. ట్రింగ్.. ట్రింగ్..

''హలో.. సాయి కన్‌స్ట్రక్షన్స్..'' ఎప్పటి ఆ ఫోన్‌ని వివేక్ అందుకొన్నాడు.

మన్నాడ సత్యప్రకా రావు

A అడల్ట్స్ ఓన్లీ కథ!

''హలో. ఈజ్ దట్ మిస్టర్ చరణ్'' చాలా శ్రావ్యంగా ఉంది ఆ కంఠం.

''నో.. జస్ట్ ఏ మినిట్'' అని మౌత్ పీస్‌కి చెయ్యి అడ్డం పెట్టి చరణ్‌కి మళ్ళీ సౌంజ్ఞ చేసాడు వివేక్, సన్నగా విజిల్ వేస్తూ ''లావణ్య కన్‌స్ట్రక్షన్స్'' అనుకొంటా అంటూ.

తల భారంగా ఉంటే కణతలు నొక్కుకుంటూ అప్పుడే పూర్తయిన ప్లానును మరోసారి స్టడీ చేస్తున్న చరణ్ ఒక్క ఉదుటున ఫోన్‌ని తీసాడు. వివేక్‌ని మనసులో తిట్టుకొంటూ 'వెధవ.. వీడు కో-ఇంజనీర్ అయిపోయాడు. దాంతో ఇద్దరికీ ప్యారలల్ ఫోన్ పెట్టారు. టక్కున తీస్తాడు. కాల్స్ అన్నీ ఎక్కువ నాకే వస్తాయని తెలిసినా.. ఎవరెవరు ఫోన్ చేసారో తెలియడమేకాదు వారెలా ఉంటారో కూడా తెలుసు వెధవకి'

''హలో.. చరణ్ హియర్'' గొంతులోకి ప్రత్యేకమైన 'టోన్'ని తీసుకొచ్చి క్యాజువల్‌గా ఉండటానికి ప్రయత్నిస్తూ అన్నాడు.



''హలో..చరణ్..నేను లావణ్యని మాట్లాడుతున్నా'' చరణ్‌లో నూతన తేజం. వివేక్‌గాడు ఎక్కడ పసిగడతాడోనని ఎంత అణుచుకొన్నా ఆగని చైతన్యం. తలనొప్పి మాయం. నవ్యకాంతి.

''ఏమిటో ఈ దీనుడి మీద ఇంత దయ''

''నా దయ ఏమోగానీ..ప్రస్తుతం ఈ దీనురాలికి నీ దయ కావాలి.'' అంది ఎంతో ఇదిగా.

''దయా..ఆజ్ఞాపించు దేవీ! ఏం కావాలి?'' ఆమె ఎదురుగా ఉండి ఉంటే ముందు మోకరిల్లే వాడే.

''ఏం లేదు. ఒక టెండర్ ఫైనలైజ్ చెయ్యాలి. ఈ రోజే ఆఖరి రోజు. మా స్టాఫ్ అంతా రడీ చేసారు. నువ్వొకసారి చూసి, సజెషన్స్ ఏమైనా ఉంటే ఇచ్చి ఎంతకి కోట్ చెయ్యమంటావో చెబితే చాలు'' అంది.

''అంత చేస్తే నాకేంటంట'' అడిగాడు.

''కాయో పండో ఏదో ఇస్తాలే'' అంది గోముగా.

''కాయెందుకు..నాకు పళ్ళే కావాలి''

''ఏయ్... అవునూ! ఇందాకా ఫోన్ చేస్తే లేవు. తలనొప్పిగా ఉందన్నావుట. ఎవరో చెప్పారు.''

వివేక్ మీద పీకల దాకా కోపం వచ్చింది చరణ్‌కి. తనకోసం ఫోన్ వస్తే ఉన్నారు, లేరు ఏదో ఒకటి చెప్పకుండా..విషయం పొడిగిస్తాడు. ఆడ వాళ్ళయితే మరీను. అందులో లావణ్య గొంతును బాగా పట్టేస్తాడు. వెధవ- అని తిట్టుకొంటూ ''అబ్బే! ఏం లేదు. నొప్పి ఉన్న మాట నిజమే. మందు కోసం చూస్తున్నాను. నీ గొంతు విన్నాకా తగ్గిపోతోంది''



**అంతరా పోజు**

**'ఓం' అనే అక్షరం చూస్తే తపస్సు చెయ్యాలనిపిస్తుంది కదూ దేనికోసం అని ఎవరూ అడగకండి! ఎందుకంటే అంతరా మాలీ పోజు చూస్తేనే తెలిసిపోతుంది!**

**-గీతా శ్రీనివాస్**

అన్నాడు కొంచెం మత్తుగా.

''అబ్బా కవిత్వం వచ్చేస్తోందే! ఇంతకీ ఎప్పుడొస్తావు? లంచ్ టైంలో రాగలవా..కలసి లంచ్ తీసుకొందాం.''

''తప్పకుండా. ఓ అరగంటలో నీ దగ్గరుంటాను. ఏం తినిపిస్తావో..మరి..మరి..'' నసిగాడు.

''ఆయన ఊర్లో లేరు.''

''ఓ.కే.''

★ ★ ★

చరణ్, లావణ్య ఇంజనీరింగ్ కాలేజీలో క్లాసుమేట్స్. కాలేజీ వదిలిన పదిహేను సంవత్సరాలకు మళ్ళీ వృత్తిరీత్యా కలిసారు. ఇద్దరికీ పిల్లలు. 'సంసారాలు' ఎవరివి వారికున్నా విడిపోయిన వారి స్నేహం మళ్ళీ వికసించటం మొదలయ్యింది. లావణ్యకి ముప్పై అయిదేళ్ళని, ఇద్దరు పిల్లల తల్లని అంటే ఎవరూ నమ్మరు. అంతటి లావణ్యం ఆమెది. పరిపూర్ణ ప్రౌఢ ఆమె. ముఖ్యంగా ఆమె నడుం మీద ముడుతలు, ఆమె ఘనమైన గుబ్బల బరువుకి, ఆ క్రింద సువిశాల జఘన భాగపు ఒత్తిడికి తట్టుకోలేని సన్నని నడుము కృంగిపోకుండా ఏర్పాటు చేసిన షాక్ అబ్జార్బర్స్ ఆ ముడుతలు. ఆమె భర్త ఓ కాంట్రాక్టర్. అతను సాధారణంగా ఫీల్డ్ వర్క్ చూసుకుంటూ కొత్త కాంట్రాక్ట్స్ కోసం నెలలో పదిహేను ఇరవై రోజులు టూర్లలో ఉంటాడు. లావణ్య ఆఫీసు వర్క్ చూసుకొంటూ ఉంటుంది. బొంబాయి ఆఫీసు నుంచి హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అయిన చరణ్‌కు సంవత్సరం క్రిందట కాకతాళీయంగా ఆమె కలిసింది. చరణ్ సూచనల మేరకు ఆమె వేసిన టెండర్లన్నీ కలసి రావడంతో లాభాలతోపాటూ వారి మధ్య స్నేహమూ పుంజుకొంది. అప్పటికే పది సంవత్సరాల వైవాహిక జీవిత అనుభవం, దాంపత్యంలో సాధారణంగా తలెత్తే స్తబ్దత వారిరువురిని మరింత దగ్గర చేర్చింది. అయితే ఏదో జంకు వారిని హద్దులు దాటనీయలేదు. ముఖ్యంగా లావణ్యే చరణ్ దూకుడికి కళ్ళెం వేసేది. సరసాన్ని సంభాషణలకే పరిమితం చేసేది. ఆమెకు అతని తెలివి తేటలు అవసరం. వ్యక్తిగా మంచివాడే..తన మీద ఆశ ఉందని ఆమెకి తెలియకపోదు. ఆ ఆశని క్యాష్ చేసుకొంటోంది. తమ కంపెనీ అభివృద్ధికి అతని సహకారం అవసరం.

★ ★ ★

ముందు చెప్పినట్లుగానే లంచ్ టైంకి ఆమె దగ్గరకు వెళ్ళాడు. పావుగంటలో వారి టెండర్ ఫైల్‌ను పరిశీలించి తగిన సూచనలు చేసాడు. నోట్ చేసుకొందామె. తరువాత కొసరి కొసరి భోజనం వడ్డించింది. మధ్య మధ్యలో ఇరువురి వ్రేళ్ళు ఎన్నో సార్లు తగిలాయి. గమనించి గమనించనట్లే ప్రవర్తించింది.

''ఒంట్లో ఎలా ఉంది..తలనొప్పి తగ్గిందా'' అడిగిందామె.

''తలనొప్పి ఎప్పుడో పోయింది. నువ్వు ఫోన్ చేసినప్పుడే..కాని ఒళ్ళు వేడెక్కిపో

తోంది. మనము మనసులో లేదు'' అన్నాడు ధైర్యం చెయ్యాలనుకొంటూ.

**''ఆదీ తగ్గిపోతుంది.** రమకి ఫోన్ చేసి చెబుతా. ఏం చెయ్యాలో''

**''ఏం ఆదేదో** నువ్వే చెయ్యొచ్చుగా''

**''అబ్బో!** ఎన్నాళ్ళకు మాటలు వస్తున్నాయి అబ్బాయికి'' అంది కొంటెగా నవ్వుతూ.

''లావణ్యా..'' చరణ్ కంఠం వణికింది.. ఇంతలో కాలింగ్ బెల్ మ్రోగింది.

''ఓ! పనిమనిషి వచ్చినట్లుంది. మళ్ళీ కలుద్దాం'' అంది.

బలవంతాన చరణ్‌ని సాగనంపుతూ..

నోటి దగ్గర కూడు లాగేసినట్లయింది చరణ్‌కి.

★ ★ ★

ఆఫీస్‌కొచ్చి కూలబడ్డాడు చరణ్.

''ట్రింగ్..ట్రింగ్'' మ్రోగింది ఫోన్. ఈసారి వేరెకన్నా ముందు చరణే తీసుకొని ''హలో'' అన్నాడు. 'సారీ' చెప్పడానికి లావణ్య ఫోన్ చేసుంటుందని ఊహిస్తూ.

''ఏమండీ! నేనూ..రమని..మాట్లాడుతున్నాను''

''ఊహ్!'' నిట్టూర్చాడు.

''ఏమండీ. ఇంకా తగ్గలేదా'' ఎంతో బాధగా అడిగింది రమ.

ఒక్కసారి తల విదిలించుకొని ''తగ్గింది'' చెప్పాడు.

''భోజనం చేసారా?''

''ఆ! వంకాయ కూర బాగా చేసావు''

''వంకాయా! తేలికగా అరుగుతుందని నేను బీరకాయ కదండీ పెట్టింది''

**ఖంగుతిన్నాడు.** ''ఓ..అదా..కొంచెం రుచి తెలియలేదు. మొత్తానికి బాగుంది'' అన్నాడు తడబడుతూ.

**తన** టేబిల్ ప్రక్కనున్న క్యారేజ్ వెక్కిరించింది.

''సరే. తొందరగా వచ్చెయ్యండి'' అని ఫోన్ పెట్టేసింది.

★ ★ ★

రాత్రి చరణ్ ఇంట్లో...

పది గంటలు దాటింది. పిల్లలిద్దరూ నిద్రపోయారు.

కణతలు నొక్కుతున్న రమను లాక్కొన్నాడు మీదకి.

''ఉండండి. లైటు తీసేస్తా''

''వద్దు. లైట్ ఉంచు..''

''హవ్వ..పిల్లలు''

''పద ప్రక్క గదిలోకి వెడదాం''

''మధ్యలో మెళకువ వచ్చి చూస్తే మనం కనబడకపోతే పిల్లలు జడుసుకొంటారండీ... వంట్లో బాగోలేదన్నారుగా! ఇవాళ వద్దండీ. అబ్బ చెబితే వినరూ..వేసం కానిచ్చి పడుకోండి. రేపు శ్రావణ శుక్రవారం. వేగం లేవాలి. పనిమనిషి రాలేదు. బోలెడు అంట్లున్నాయి. అబ్బ గడ్డం గుచ్చుకుంటోంది.'' అలా ఆ సమయంలో అనవసరమయిన ఎన్నో విషయాలు ఏకరువు పెట్టి..నిర్లిప్తంగా ఉండి..నిద్రలోకి జారుకొంది రమ. రమ మాటలను వినడం ఎప్పుడో మానేశాడు చరణ్.

వింటే వీరసం కాదు వార్ధక్యం ముంచుకొస్తుంది. పడకగదిలో ప్రప్రథమ వాజీకరణం ఆయిన స్త్రీ ఎలా ఉండకూడదో అలా ఉంటుంది రమ. ఆరోజు..ప్రతీ రోజు..

ఆమె ఎలా ఉన్నా చరణ్ మనసులో ఉన్నది లావణ్య..ఆ రాత్రి..ప్రతీరాత్రీ..

★ ★ ★

అదే సమయంలో లావణ్య ఇంట్లో ఫోన్ మ్రోగింది. నిజామాబాద్‌లో వున్న ఆమె భర్త నుంచి ఆ ఫోన్.

''హలో..లావణ్యా..నేను''

''హలో..ఎక్కడ నుంచి..బాగున్నారా..''

చెప్పాడు.

''ఎప్పుడొస్తున్నారు''

''రేపు రాత్రికి వచ్చేయవచ్చు. జాగ్రత్త... ఉంటా'' ఫోన్ పెట్టేశాడు.

ఉస్సూరుమంది లావణ్య. చరణ్ గుర్తువచ్చాడు. అదే ఫోన్ చరణ్ చేసినట్లయితే... అందులోను రాత్రి... ఇలాగేనా మాట్లాడేవాడు? క్యాంప్‌కెళ్ళి వారం రోజులయింది. రోజూ రాత్రి ఫోన్ చేసి క్షేమసమాచారాలు కనుక్కొంటారు. అంతేనా? అదే చరణ్ అయితే ఫోన్‌లోనే తనను ఏదో చేసేస్తాడు. ఎంత చక్కగా మాట్లాడతాడు. ఎంత సాయం చేస్తున్నాడు. తన మీద కోరిక ఉంది. తీర్చే అవకాశం బోలెడుంది. ఎందుకో తెగించలేకపోతోంది. తనూ సున్నితంగానే కోరిక వెలిబుచ్చుతున్నాడు. తనే చొరవ తీసుకుంటే బాగుండును. ఏదో జంకు. తను కావాలనే పనిమనిషిని మధ్యాహ్నం రెండు గంటలకు రమ్మంది. రాకుండా ఉంటే తను లొంగిపోయుండేది. ఈ తాళి..కట్టింది ఓ మొద్దు మనిషి అయినా..అడ్డొస్తోంది. తనంటే భర్తకి ఇష్టమే. మరి చరణ్ ఎందుకు గుర్తు వస్తున్నాడు? ఏదో తెలియని వెలితి. గ్యాప్.. దానిని చరణ్ పూరిస్తున్నాడు.

★ ★ ★

నిద్రపట్టడం లేదు..చరణ్‌కి. ప్రక్కన రమ ప్రశాంతంగా నిద్రపోతోంది.

ప్రొద్దుటనుంచి తనకోసం ఎంత వర్రీ అయ్యింది. తనేమో..భోజనానికి రమ్మంటే లావణ్య దగ్గరకెళ్ళాడు. తప్పు చేస్తున్నాడా?

ఊహు..తనకేదో కావాలి. తనని ప్రేమిస్తే సరిపోదు. వర్రీ అయితే సరిపోదు. ఇంకా ఏదో కావాలి.

ఏదో వెలితి. అది తీరుస్తున్న వెలతి... లావణ్య..

నిద్రపట్టక అటూ ఇటూ కదులుతూ తనూ నిద్రలోకి జారుకొన్నాడు.

భార్య ప్రక్కనే ఉన్నా..భర్త దూరంగా ఉన్నా..ఒకేలా ఉంది చరణ్‌కి, లావణ్యకి.

★ ★ ★

మరో ముగింపు-

ఈ కథని ఇలాగే ముగిస్తే ఒప్పుకోరు హిపోక్రటిక్ క్రిటిక్స్. రమ, లావణ్య ఫ్రెండ్స్ అయ్యుండాలి. ఈసారి మళ్ళీ చరణ్ లావణ్యతో సరసాలు మొదలుపెట్టబోతే సీన్‌లోకి రమ రావాలి. ఇద్దరు కలిసి నాటకం ఆడి చరణ్‌కి బుద్ధి చెప్పాలి. కథలో నీతి పెట్టాలి. అప్పుడు ఒప్పుకుంటారు.

కాని మొదటి ముగింపే అసలైన ముగింపు.

చరణ్‌ని రమ, లావణ్యలు ఒకే రకమైన ప్రశ్నలడిగితే రెండు విభిన్నమైన సమాధానాలు ఎందుకొచ్చాయి? ఒకరి దగ్గర లేనిది మరొకరి దగ్గర నిజంగా ఉందా?

ప్రేమ ఉండటం వేరు. చూపించటం వేరు.

రమంటే ప్రేమ ఉన్నా, లావణ్య అంటే చరణ్‌కి ఎందుకంత ఇది? భార్యాభర్తల మధ్య సంభాషణ పేలవంగా ఎందుకుంటుంది?

అందం..ఒకటే కారణం కాదు. ప్రేమ 'రొటీన్' అయిపోవడమా??! ఉదాసీనతా? సగటు సరసాలు ఇలాగే ఉంటాయి. ఇలాగే తెల్లారిపోతాయి...

